94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

Bakers' Fun
• CAKES • COOKIES • PIZZAS • BURGERS • SWEETS
రాయపూడి, ఫోన్: 98859 00500

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

'రాజధాని వార్తలు' పత్రికలో ప్రకటన కొరకు సంప్రదించండి
వై.రాజశేఖర్
ఫోన్ : 98480 89624, 9440662699
మంగళగిరి, గుంటూరు, విజయవాడ

అమరావతి సంపుటి : 4 సంచిక : 39, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 1 - ఆదివారం 7 జులై, 2019
Amaravati Volume : 4 Issue : 39, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 1 - Sunday 7 July, 2019

వివరాలు 2లో...

పూర్తిస్థాయిలో పార్టీ కోసమే పనిచేయాలని : చంద్రబాబు

వివరాలు 3లో...

ఈపటి మేటి ప్రసంగం

వివరాలు 4లో...

అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం ?

వివరాలు 4లో...

నిస్సిగ్గుగా బీజేపీ అసత్యాలు

కష్టాల కడలిలో కౌలు రైతు

- ప్రభుత్వ ఆదేశాలు బ్యాంకులు బేఖాతరు

రాజధాని వార్తలు, అమరావతి : కౌలు రైతుల కష్టాలు తీర్చాలని కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని సూచించింది జగన్ సర్కార్. అయితే కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా ఉన్నా బ్యాంకర్లు మాత్రం అందుకు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కౌలు రైతులకు భరోసా కల్పించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం అందులో భాగంగా అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి ఎలిజిబిలిటీ కార్డులు అందిస్తుంది. ఎవరైతే లోను ఎలిజిబిలిటీ కార్డులు తీసుకున్నారో వారందరికీ బ్యాంకర్లు రుణాలు ఇవ్వాల్సి ఉంది. అయితే కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు మాత్రం ఆసక్తి చూపించడం లేదు.

కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని సూచించినా రికవరీకి సంబంధించి చట్టపరమైన, సాంకేతిక కారణాలు ఎదురవుతాయన్న ఉద్దేశంతోనే కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలనే ప్రభుత్వ ప్రతిపాదనపై బ్యాంకర్లు నిరాసక్తత ప్రదర్శిస్తున్నారు. ఉదాహరణకు కడప జిల్లాలో 2017- 18 సంవత్సరానికి 1800 మంది రైతులకు ప్రభుత్వం లోను ఎలిజిబిలిటీ కార్డులు జారీ చేసినప్పటికీ 554 మంది రైతులు మాత్రమే బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందారని తెలుస్తుంది. జిల్లాలో 15 వేల మంది కౌలు రైతులు వరి ఉద్యానవన సాగు నిర్వహిస్తున్న కేవలం 554 మంది రైతులకు మాత్రమే గత సంవత్సరం బ్యాంకులు రుణాలిచ్చాయి.

భూయజమానుల సహకారం లేక రుణాలు తీసుకోవటంలో కౌలు రైతులకు ఇబ్బందులు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో భూ యజమానులు కౌలుదారు రైతుల రుణాలకు సంబంధించిన ఫారం పై తమ అంగీకారం తెలుపుతూ సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ భూ యజమానులు అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. కౌలు రైతులకు రుణాలు ఇచ్చినంత మాత్రాన అది ఈ వారి భూములపై హక్కులను ఏ విధంగా ప్రభావితం చేయదని ప్రభుత్వం చెప్పినప్పటికీ కౌలు రైతులకు భూయజమానులు సహకరించటం లేదు. కౌలు రైతులు బ్యాంకు రుణ సదుపాయం పొందడం వల్ల తమ భూముల పై హక్కు వస్తుందేమో అన్న భయంతో భూ యజమానులు బ్యాంకు లోన్ లు ఇచ్చేందుకు తమ అంగీకారం తెలుపుతూ సంతకం చేసి కౌలు రైతులకు సహకరించడం లేదు.

చట్టపరమైన, సాంకేతిక కారణాలతో రుణాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న బ్యాంకర్లు ..ప్రభుత్వ చొరవ అవసరం ఇక బ్యాంకర్లు రుణాలను తిరిగి వసూలు చేసే క్రమంలో సాంకేతికమైన చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయన్న ఉద్దేశంతో భూ యజమానులు అంగీకారం లేకుండా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో కౌలు రైతుల కష్టాలు తీర్చాలని, భూ యజమానులతో సమానంగా వారికి కూడా పంట రుణాలు అందించాలని, కౌలు రైతులకు కూడా రైతులకు అందించే సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని భావిస్తున్న ప్రభుత్వ ఆశయం నీరుకారిపోతోంది. ఏది ఏమైనా కౌలు రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలని

- మిగతా 2 లో

బిస్కెట్లొద్దు.. హెల్తీ స్నాక్స్ మాత్రమే : కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ... అధికారిక సమావేశాల్లో ఆరోగ్యకరమైన స్నాక్స్ మాత్రమే ఇవ్వాలనే షరతు పెట్టింది. ఇప్పటివరకూ ఇస్తున్న బిస్కెట్లను ఇకపై ఇవ్వరాదని ఆదేశించింది. అధికారిక మీటింగ్స్‌లో వేపిన శనగలు, బఠాణీలు, బాదం, ఖర్జూరాలు, వాల్‌నట్స్ వంటివి మాత్రమే ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ హర్ష వర్ధన్ ఆదేశించారు. అందువల్ల ఇకపై ప్రభుత్వ క్యాంటీన్లలో బిస్కెట్ ప్యాకెట్లు కనిపించవు. మీటింగ్స్‌లో కూడా బిస్కెట్లను ఇవ్వరు. వాటి బదులుగా మరమరాలు, శనగలు, ఖర్జూరాలు, వేపిన శనగలు, బాదంపప్పులు, అక్రోట్లు వంటి ఆరోగ్యకరమైన ఆహార చిరుతిళ్లు, పప్పులు, గింజలను మాత్రమే అందుబాటులో ఉంచుతారు. అధికారిక సమావేశాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను అమ్మరాదని ఇదివరకు ఆరోగ్య శాఖ ఇచ్చిన ఆదేశాల్ని మరోసారి గుర్తుచేశారు హర్షవర్ధన్. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో వాటర్ తాగడం ఆరోగ్యానికి హానికరమని కేంద్ర ఆరోగ్య శాఖ భావించింది. బిస్కెట్లలో మైదా అనేది ఆరోగ్యానికి హానికరమని డాక్టర్లు చెబుతుండటంతో... బిస్కెట్ల బదులు... ఆరోగ్యానికి మేలు చేసే... హెల్తీ స్నాక్స్ మాత్రమే ఇవ్వాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

రేపటి నుంచి జగన్ ప్రజాదర్బార్

రాజధాని వార్తలు, అమరావతి : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం సహా సత్వర పరిష్కారంపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టి సారించారు. జూలై 1నుంచి ప్రజాదర్బార్ ప్రారంభానికి మహూర్తంగా నిర్ణయించారు. దీనికోసం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. రోజూ ఉదయం గంటపాటు సామాన్య ప్రజలను కలిసి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక గుంటూరుజిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలు తెలియజేసేందుకు పెద్ద ఎత్తున అక్కడికి తరలివస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా వివిధ రంగాలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉంటున్నారు. వ్యక్తిగత సమస్యలు, తమ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని సామాన్య ప్రజలు సైతం వినతి పత్రాలతో వస్తున్నారు. వచ్చిన వారందరి నుంచీ నెలరోజులుగా ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు వినతులు తీసుకుంటున్నారు. చాలా మంది నేరుగా సీఎం జగన్‌ను కలిసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రజల విన్నపాలు తెలుసుకున్న సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. ఆలోపు తగిన ఏర్పాట్లు చేయాలన్న సీఎం ఆదేశాలతో ఇప్పటికే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. క్యాంపు కార్యాలయం ప్రవేశమార్గం వద్ద ఓవైపు షెడ్డును నిర్మించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అక్కడ వేచి ఉండే అవకాశం కల్పిస్తారు. మంచినీటి సదుపాయం, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. జులై 1 నుంచి రోజూ ఉదయం 8గంటల తర్వాత గంట పాటు సీఎం జగన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, స్వయంగా వారి సమస్యలు తెలుసుకుంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాతే సీఎం.. రోజువారీ అధికారిక కార్యక్రమాలు, శాఖాపరమైన సమీక్షల్లో పాల్గొంటారని అధికారిక వర్గాలు తెలిపాయి. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు... హైదరాబాద్ బేగంపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను ప్రారంభించి కొనసాగించారు. ఆయన మార్గంలోనే ప్రజా దర్బార్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించాలని జగన్ నిర్ణయించి అమలు చేయబోతున్నారు. సీఎం నేరుగా ప్రజలను కలిసే కార్యక్రమం కావడంతో భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అదనంగా సిబ్బందినినియమించడం సహా వచ్చిన వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపేందుకు స్కానర్లను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చిన వారికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగు సౌకర్యాలు కల్పించడంపై సీఎంవో అధికారులు దృష్టి పెట్టారు.

కొత్త పింఛన్ పుస్తకాలొచ్చేశాయ్..

- చిత్తూరు జిల్లాకు 5.90 లక్షల పుస్తకాల ముద్రణ

రాజధాని వార్తలు, చిత్తూరు : కొత్త పింఛను పుస్తకాలు వచ్చేస్తున్నాయి. జూలై 8వ తేదీన మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పింఛనుతో పాటు లబ్ధిదారులకు కొత్త పుస్తకాలు ఇవ్వనున్నారు. జిల్లాలో 5,89,572 మంది పింఛన్‌దారులు ఉన్నారు. ప్రస్తుతం చెలామణిలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ కొత్త పుస్తకాలు రెండు నెలల క్రితమే ఇచ్చారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వ పాలన రావడంతో కొత్త పింఛన్ పుస్తకాలు ముద్రించారు.

పుస్తకం ఎలా ఉండాలో నమూనాను గురువారం ఓ నమూనాను పంపగా దాన్ని మార్పు చేసి శుక్రవారం మరో నమూనాను డీఆర్డీఏ కార్యాలయానికి పంపింది. కవర్ పేజీపై దివంగత సీఎం రాజశేఖరరెడ్డి, సీఎం జగన్ చిత్రాలు ముద్రించారు. పుస్తక వెనుక కవర్‌పేజీలో పాదయాత్రలో వృద్ధులు, సీఎం జగన్ వున్న చిత్రాలు ముద్రించారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పింఛనుదారులకు ప్రభుత్వం చేయనున్న సాయం వివరాలు నమోదు చేసి లోపల మొదటి పేజీలో పింఛనుదారుని ఫొటో, వివరాలు పొందుపరచేలా ఏర్పాటు చేశారు. 2023 సంవత్సరం వరకు ప్రతి నెలా పింఛన్ పంపిణీ నమోదుకు వీలుగా ముద్రించారు.

చిటికెడు మెదడు చితికినట్టుంది...

విజయసాయిరెడ్డి ట్వీట్

రాజధాని వార్తలు, హైదరాబాద్ : ఏపీలోని అధికార వైసీపీ, విపక్ష టీడీపీ మధ్య ట్విట్టర్ వార్ కొనసాగుతోంది. టీడీపీ తరపున చంద్రబాబు తనయుడు,ఏపీ మాజీమంత్రి నారా లోకేశ్ ట్విట్టర్ వేదికగా సీఎం జగన్, వైసీపీపై విరుచుకుపడుతుంటే... టీడీపీ మాజీ మంత్రి లోకేష్, దేవినేని ఉమలపై విజయసాయి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మంగళగిరి ప్రజలు ఈడ్చి కొట్టిన తర్వాత లోకేశ్ చిటికెడు మెదడు మరింత చిట్లినట్టుంది ఎద్దేవా చేశారు. స్థాయికి మరచి చెలరేగుతున్నారని విమర్శించారు. మీ తండ్రి చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకుని మాపై కుట్ర చేశారని... ఇప్పుడు అదే చిదంబరం, ఆయన కొడుకు బెయిలుపై ఉన్నారని వ్యాఖ్యానించారు. మీ దొంగల ముఠాకు మూడే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. విజయవాడలో దోమల గుంపుల రియల్ టైమ్ డేటా, అవి ఆడో మగో తెలుసుకోవడానికి రూ.1.5 కోట్లు నాకేశారని ధ్వజమెత్తారు. ప్రపంచంలో ఎక్కడా దోమల డేటా సేకరించే మూర్ఖపు ప్రయత్నం జరిగిన దాఖలాలు లేవని అన్నారు. దోమల పేరు చెప్పి కోటిన్నర ప్రజాధనాన్ని గుటకాయస్వాహా చేయడం మొదటిసారి వింటున్నామని మండిపడ్డారు.

జగన్‌ను ఉద్దేశించి విధి క్రూరమైందని ఏదో అనబోయి దేవినేని ఉమా ఆగారన్న విజయసాయిరెడ్డి... చేతబడి గాని మొదలుపెట్టావా ఏంటి అంటూ ఆయనకు కౌంటర్ ఇచ్చారు. మంత్రిగా పనిచేస్తూ దేవినేని ఉమ అన్న రమణ రైలు ప్రమాదంలో మరణించారన్న విజయసాయిరెడ్డి... ఉమ వదిన గారిది సహజ మరణం కాదంటారని అన్నారు. దుర్మార్గాలతో ఈ స్థాయికి చేరావంటే విధి ఎంత దయలేనిదో తెలియటం లేదూ అంటూ ఉమపై సెటైర్లు వేశారు.

మరో 10 మందికి సీఆర్డీఏ నోటీసులు

రాజధాని వార్తలు,అమరావతి : ఉండవల్లి సమీపంలో కృష్ణా కరకట్ట లోపల ఉన్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన సీఆర్డీఏ అధికారులు శనివారం మరో 10 మందికి నోటీసులు జారీ చేశారు. అక్రమ నిర్మాణమంటూ ఇప్పటికే ప్రజావేదికను కూల్చివేసి, చంద్రబాబు నివాసం ఉంటున్న ఇంటి యజమాని లింగమనేని రమేష్‌కు సైతం రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం తులసీ గార్డెన్స్, లింగమనేని రమేష్, చందన బ్రదర్స్, నరసాపురం మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, పాతూరి సుధారాణి, శైవక్షేత్రంలోని ఆరుగురికి సీఆర్డీఏ అధికారులు నోటీసులు జారీ చేశారు. కృష్ణానది నుంచి కరకట్టకు మధ్యలో ఉన్న భవనాలన్నింటికీ నోటీసులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

చంద్రబాబు ఉండబోయే నివాసం ?

సాధారణ పెంకుటిల్లు..! మట్టినేల ప్రహారీ..!

రాజధాని వార్తలు, అమరావతి/హైదరాబాద్ : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్న నివాసం పై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో అందుకు తగ్గట్టుగా వాటికి చెక్ పెట్టే రీతిలో వ్యవహరించేందుకు బాబు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. మేడలు, మిద్దెలు, భవంతులు కాకుండా అతి సాధారణమైన పెంకుటిల్లు, మట్టినేల ప్రహారీలో ఉండేందుకు బాబు సిద్ధమౌతున్నారు. ప్రతిపక్షనేత హోదాలో ప్రజల మధ్యన ఉండేందుకు ఉండవల్లిలోని ఓ పెంకుటిల్లుకు చిన్న చిన్న మరమ్మతులు చేయించుకుంటున్నారు చాంద్రబాబు.

అదొక పురాతనమైన పెంకుటిల్లు. ఆ ఇంటి యజమాని శాంతమ్మ... ఓ సాధారణ గ్రామ పంచాయతీ సర్పంచ్. పాటుబడినట్టుగా ఉన్న ఆ పాత ఇంటికి మరమ్మతులు చేయించి, అందులోకి చంద్రబాబు వెళతారట. అతి పెద్ద బంగళా నుంచి, పాటుబడిన పెంకుటింటికి చంద్రబాబు ఎందుకు వెళ్లాలనుకుంటున్నారు...? నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన విలాసవంతమైన బంగ్లాలో అద్దెకు ఉన్న చంద్రబాబుపై ఎన్నెన్నో విమర్శలు వెల్లువెత్తాయి. కరకట్ట వద్ద అక్రమంగా నిర్మించిన లింగమనేని వారి ఇంటిని తీసుకున్న ఆయన.. ముఖ్యమంత్రిగా అక్కడే నివాసం ఉంటున్నారు. దాని పక్కనే ప్రజావేదిక పేరుతో ఒక భవనాన్ని నిర్మించారు. అది కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించింది.

దీంతో ఏపీ సీఎం జగన్.. ప్రజావేదికను కూల్చివేయాలని చెప్పటంతో పాటు.. కరకట్టపైన అక్రమంగా నిర్మించిన యాభై.. అరవై ఇళ్లను కూల్చివేయాలన్న పట్టుదలతో ఉన్నారు. ప్రజావేదిక తర్వాత కూల్చే ఇల్లు చంద్రబాబు అద్దెకు ఉన్న ఇంటిగా చెబుతున్నారు. దీనికి తోడు ఏపీ అధికారపక్ష నేతలు కూడా... 'అక్రమంగా నిర్మించిన ఇంట్లో చంద్రబాబు ఎలా ఉంటారు..?' అని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో, బాబు ఉండాల్సిన ఇంటికి సంబంధించిన చర్చ టీడీపీలో జోరుగా సాగుతోంది. ఏపీ అధికారపక్షానికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా.. వేలెత్తి చూపించేందుకు

- మిగతా 2 లో

ముఖ్యమంత్రి కార్యాలయ సిపిఆర్వోగా పూడి శ్రీహరి నియమకం

కేసీఆర్, జగన్ ల తదుపరి సమావేశం ఏపీలో!

- ఈసారి ఏపీలో భేటీ కానున్న కేసీఆర్, జగన్
- వచ్చే నెల 9, 10 తేదీల్లో సమావేశం
- పలు అంశాలపై లోతుగా చర్చలు

రాజధాని వార్తలు, అమరావతి/హైదరాబాద్ : తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు కలసికట్టుగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్‌లు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వీరు భావిస్తున్నారు. గోదావరి జలాలను కృష్ణకు తరలించేందుకు ఇరువురు ముఖ్యమంత్రులు హైలెవెల్ మీటింగ్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. మరో రెండు వారాల్లో మరోసారి భేటీ కావాలని తాజాగా నిర్ణయించారు. వచ్చే నెల 9, 10 తేదీల్లో ఏపీలో ఇరువురు సీఎంలు భేటీ కానున్నారు. ఈ సమావేశంలో విద్యుత్, ఏపీ భవన్, పౌరసరఫరాలు, ఉద్యోగుల విభజనపై లోతుగా చర్చించనున్నారు. ఇరు రాష్ట్ర సమస్యలపై అధికారులు ఇప్పటికే స్పష్టతకు వచ్చారు. త్వరలోనే ఇరు రాష్ట్రాల సీఎస్ లు తిరుపతిలో భేటీ కానున్నారు. అనంతరం ఇరువురు సీఎంలు సమావేశమవుతారు.

రాజధాని వార్తలు కలం

అమరావతిలోని జరిగిన తప్పులు

రాజధాని అమరావతిలో జరిగిన అవకతవకలపై విచారణకు, ప్రభుత్వం ఒక ప్యానెల్‌ను ఇటీవల నియమించారు. రాజధాని ప్రకటించినప్పటి నుండి అనేక ఆరోపణలను గత ప్రభుత్వ పాలకులు, అధికారులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజధాని అమరావతిపై లోతైన అధ్యయనం చేయాలని నిర్ణయించింది. తరువాతనే రాజధాని అభివృద్ధిపై దృష్టి పెట్టే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతిలోని ప్రజలు అనేక అంశాలపై విచారణ జరిపి సుపరిపాలన అందించాలని కోరుకుంటున్నారు. వాటిలో మచ్చుకు కొన్ని...

రాజధాని అమరావతి కృష్ణానది ఇసుక రీచ్‌లలో గ్రామస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి రాజకీయ నేతలు, పలువురు మండల అధికారులు కూడా కలసి ఇసుక దందా చేసి కోట్లు గడించినట్లు సమాచారం. ఎసైన్డ్ భూములను అత్యంత చౌకగా కొని వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న రాజకీయ నాయకులు వాటిని ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చి తరువాత ప్లాట్లను అమ్ముకున్న పరిస్థితి, కృష్ణానదిలో పొలాలను చూపించి ల్యాండ్ పూలింగ్‌లో ప్లాట్లు పొందటం, అక్రమ ఇసుక రవాణా, కృష్ణా నది లంక భూములను బడాబాబులు లాక్కొని లబ్దిదారులను వంచించటం, ల్యాండ్ పూలింగ్‌లో లాటరీ పద్ధతి అని చెప్పి కావలసిన వారికే మంచి ప్లాట్లను కేటాయించటం, రైతుకూలీలను 2500 రూ. ఇస్తామని చెప్పి అర్హులైన అబ్దిదారులకు కాకుండా జన్మభూమి కమిటీ మెంబర్లు చెప్పినవారికే ఇవ్వటం, గత ప్రభుత్వం భూములను తీసుకున్న తరువాత రకరకాల రేట్లు పెట్టి వివిధ సంస్థలకు భూములను కేటాయించటం వీటివెనుక పెద్దఎత్తున లావాదేవీలు అసాంఘీకంగా జరగటం, ఇష్టా రాజ్యంగా స్విస్‌చాలెంజ్ పద్ధతిని అమలు చేయాలని ఒప్పందం చేసుకోవటం, తాత్కాలిక సచివాలయం అనిచెప్పి అమాంతంగా నిర్మాణ ఖర్చులు పెంచి లబ్దిపొందిన నాయకులు, రాజధానిలో సాధారణ ప్రజలు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టడం, తమకు నచ్చినవారికే సిఆర్‌డిఎ లో ఉద్యోగాలు ఇవ్వటం, రాజధాని ప్రాంతప్రజలకు ఉద్యోగాలిస్తామని చెప్పి మోసంచేయటం,ఇసుక మట్టి అక్రమ రవాణాచేయటం, భయపెట్టి భూములు తీసుకోవటం, రాజధాని అభివృద్ధి పేరిట రోడ్లు, భవనాల టెండర్లు తమవారికే కేటాయించటం, సబ్ కాంట్రాక్టర్లు పనులను కూడా రాజధాని రైతులకు ఇస్తామని చెప్పి కేవలం తెలుగుదేశ నాయకులనే కట్టబెట్టటం, తుళ్లూరు మండల అధికారి ఒకరు అనైతికంగా వ్యవహరించి గ్రామకంఠలలోని స్థలాలు, గ్రామంలోని చెరువులు, ప్రభుత్వ భూములు, గ్రామదొంకలు, ఎసెన్డ్ స్థలాలు బినామీలకు, గ్రామ స్థాయి, మండలస్థాయి నాయకులకు కట్టబెట్టి తద్వారా లబ్దిపొందటం, ఎల్‌పీఎస్ ప్లాట్లకు రావలసిన దానికంటే తక్కువగా సెంట్లు కేటాయించడం, ప్రతి ప్రభుత్వ పథకం అమలు చేయటంలో జన్మభూమి కమిటీ సభ్యులు జోక్యం చేసుకుని తమ అనుయాయులకే లబ్దిచేకూరేలా చేయటం, గత ప్రభుత్వం ఇచ్చే ఏరకమేనా రుణాలుకూడా ఒక వర్గానికే వచ్చేటట్లుగా చేయటం. ఇలాంటి అవినీతి కార్యక్రమాలు చేపట్టిన వారిపై ప్రభుత్వం విచారణ జరిపించాలి. తాము కోల్పోయిన ధనం గానీ, స్థలం గానీ తమకే ఇప్పించి సత్వర న్యాయం చేయాలని రాజధాని అమరావతి ప్రజల ఆకాంక్ష. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే సరైన విధివిధానాలతో ప్రజల ముందుకు వచ్చి రాజధానిలో ఎవరూ నష్టపోకుండా ప్రజలందరికీ సంక్షేమం అందించి, అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యంచేసి, అన్నీరంగాలలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశిద్దాం.

కష్టాల కడలిలో కౌలు రైతు

(మొదటిపేజీ తరువాయి)

సంకల్పించినా ఇందులో తలెత్తిన సాంకేతిక, చట్ట పరమైన ఇబ్బందులను అర్థం చేసుకొని ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోకుంటే ఈ ఖరీఫ్ సీజన్లో నూ రైతులకు పంట రుణాలు వచ్చే అవకాశం లేదు. ఒకవేళ ఇచ్చిన నామమాత్రంగా కొందరికిచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది. ఏపీలో ప్రస్తుతం 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. ఇన్ని లక్షల సంఖ్యలో కౌలు రైతులు ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు కౌలు రైతులకు అందని ద్రాక్షగానే మారిన పరిస్థితి . ప్రస్తుతం కౌలు ధరలు పెరుగుతూనే ఉన్నాయనీ, ఇన్ పుట్ ధరలు, వడ్డీల భారంతో కౌలు రైతులు కుంగిపోతున్నారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి బ్యాంకర్లతో సమావేశమై కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందించడం కోసం ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచించాలి. లేకుంటే కౌలు రైతులకు మిగిలేది కష్టాలు.. కడగండ్లే...

చంద్రబాబు ఉండబోయే నివాసం ?

(మొదటిపేజీ తరువాయి)

ఛాన్స్ లేని రీతిలో బాబు ఇంటిని ఎంపిక చేయాలన్న ఆలోచన చేస్తున్నారు. అందుకే ఆ ఇంటిని ఎంపిక చేసుకున్న బాబు.. అన్ని వసతులు ఉన్న విలాసవంతమైన భవనంలోకి మారితే.. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయి. అత్యాధునిక వసతులున్న ఇంటి నుంచి బాబును బయటకు పంపించి.. సరైన ఇల్లు లేకుండా చేశారేమిటన్న ప్రశ్న సాధారణ ప్రజల్లో తలెత్తేలా తెలుగు తమ్ముళ్లు ప్లాన్ వేస్తున్నారు. చంద్రబాబు పేరు చెప్పినంతనే విలాసాలకు కేరాఫ్ అడ్రస్ గా.. లగ్జరీ లైఫ్ ను అనుభవిస్తారన్న విమర్శ ఉంది. వీటికి చెక్ పెట్టేలా, తాజాగా ఒక ఇంటిని టీడీపీ నేతలు ఎంపిక చేశారు. ఇప్పుడున్న నివాసానికి దగ్గర్లోనే మాజీ సర్పంచ్ శాంతమ్మ తన పాత పెంకుటిల్లును ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. అది, 90 ఏళ్ల నాటి ఇల్లు. అందులో ఉంటే బాగుంటుందన్న భావనకు టీడీపీ నేతలు వచ్చారు.

చంద్రబాబు టేస్ట్‌కు తగ్గట్లు కొద్దిగా మార్పులు చేయటంతోపాటు.. ఇంటి చుట్టూ పరిసరాలు కూడా విశాలంగా ఉండటం ఆయన ఓకే అంటారని చెబుతున్నారు. సెక్యూరిటీపరంగా ఇబ్బందులు లేకుండా తాజా పెంకుటిల్లు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రాథమికంగా ఈ ఇల్లు టీడీపీ నేతలు ఓకే చేసినట్లేనని చెబుతున్నారు. అంతిమ నిర్ణయం కోసం బాబు దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఒకవేళ బాబు ఓకే అంటే... ఇంటి ఎంపిక విషయంలో బాబు సంచలన నిర్ణయం తీసుకున్నట్టే. బాబు లాంటి నేత.. పెంకుటింట్లో ఉండటం సెంటిమెంట్ పండేలా చేస్తుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అంతకు ముందు కామినేని ఆసుపత్రి ఎదురుగా ఉన్న గ్రావెల్ ఇండియా భవనాన్ని కూడా మాజీ ముఖ్యమంత్రి కోసం అద్దెకు తీసుకుంటున్నారన్న వార్తలు వెలువడ్డాయి.

వైద్యుల నిర్లక్ష్యం, బాలింత మృతి

రాజధాని వార్తలు, అనంతపురం : పట్టణ ఆస్పత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సిబ్బంది నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలి తీసింది. ఆస్పత్రిలో అక్తర్ బాను అనే మహిళ డెలివరీ అయ్యింది. అయితే ఆమెకు ఓ– పాజిటివ్ బ్లడ్ ఎక్కించాల్సిన సిబ్బంది బీ పాజిటివ్ బ్లడ్ ఎక్కించారు. రక్తం మారడంతో బాను పరిస్థితి విషమించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. దీంతో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ వైద్యుల వైఖరికి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆస్పత్రి అధికారులపై సీరియస్ అయ్యారు. అనంత ఆస్పత్రి సూపరెండెంట్ జగన్నాథంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బొండా ఉమాకు హైకోర్టు షాక్



రాజధాని వార్తలు, విజయవాడ : టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుకి హైకోర్టు షాక్ ఇచ్చింది . విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ ఫలితంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బొండా ఉమా వేసిన రిట్ పిటీషన్ విచారణార్హం కాదని కోర్టు కొట్టి పారేసింది. దీంతో ఆయన ఖంగు తిన్నారు. బొండా ఉమా రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదని పేర్కొన్న హైకోర్టు ధర్మాసనం విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలోకి దిగాడు టీడీపీ అభ్యర్థి బోండా ఉమా. ఇక ప్రత్యర్థి మల్లాది విష్ణుతో హోరా హోరీగా పోరాడినా ఆయన 25 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దీంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సక్రమంగా జరగలేదని ఆరోపిస్తూ టీడీపీ అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై కేంద్ర ఎన్నికల కమిషన్ తన వాదనలు వినిపించింది. టీడీపీ అభ్యర్థి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదని ఈసీ వాదించింది. ఈ కేసులో వాదోపవాదాలు విన్న న్యాయస్థానం రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదని స్పష్టం చేస్తూ ఈ వ్యాజ్యాన్ని శుక్రవారంనాడు కొట్టేసింది. మల్లాది విష్ణు గెలిచినట్టు ఇచ్చిన ఉత్తర్వుల రద్దు కోసం బోండా ఉమా రిట్ వేశారు. తమ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో వీవీప్యాట్లను లెక్కించిన తర్వాతే ఫలితాల్ని ప్రకటించాలని కోరినా రిటర్నింగ్ అధికారి పట్టించుకోలేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో ఆయన తనపై 25 ఓట్లతో వైసీపీ అభ్యర్థి మల్లాది విష్ణు గెలుపొందినట్లు అధికారులు మే 23న జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఆయన అందులో కోరారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పలు వ్యత్యాసాల్ని గమనించానని బోండా న్యాయస్థానానికి విన్నవించారు. ఓట్ల లెక్కింపుపై అభ్యంతరం ఉంటె ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చెయ్యాలని సూచించిన కోర్టు అయితే హై కోర్టు ధర్మాసనం ఓట్ల లెక్కింపుపై ఏదైనా అభ్యంతరం ఉంటే ఎన్నికల కమీషన్‌కు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని పేర్కొంది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తిల ధర్మాసనం ఈ అభిప్రాయం వ్యక్తం చేసింది. కానీ ఆయన కోరినట్టు ఎన్నిక రద్దు సాధ్యం కాదని పేర్కొంది.

ఈ పైలట్ సమయస్ఫూర్తికి వావ్ అనాల్సిందే!

రాజధాని వార్తలు, అంబాలా(హరియాణా) : ఓ ఐఏఎఫ్ పైలట్ అప్రమత్తత పెను ప్రమాదాన్ని తప్పించింది. శిక్షణ విధుల్లో భాగంగా జాగ్వర్ యుద్ధ విమానం హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి టేకాఫ్ అయింది. అయితే కొద్ది క్షణాల్లోనే ఆకాశంలో ఓ పక్షుల గుంపు విమానాన్ని ఢీకొట్టింది. దీంతో ఓ ఇంజిన్ దెబ్బతింది. ఆ సమయంలో విమానంలో శిక్షణ నిమిత్తం ఉపయోగించే ఇంధన ట్యాంకులు, 'క్యారియర్ బాంబ్ లైట్ స్టోర్స్' పేలుడు సామగ్రి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐఏఎఫ్ పైలట్ వెంటనే అప్రమత్తమయ్యారు. ప్రమాదాన్ని పసిగట్టి సమయస్ఫూర్తితో వ్యవహరించారు. వెంటనే విమానంలో ఉన్న బాంబులు, ఇంధన ట్యాంకర్లను కిందకి జార విడిచారు. అనంతరం విమానాన్ని పైలట్ జాగ్రత్తగా కిందకు దించి సురక్షితంగా బయటపడడం గమనార్హం. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే ఇంజిన్ నుంచి ఎగిసిపడుతున్న మంటల ధాటికి అందులోని బాంబులు, ఇంధన ట్యాంకర్లు పేలి తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించేది.

దీంతో భారత వైమానిక దళం ఆ పైలట్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. "ఆయన(పైలట్) చర్యలు వైమానిక దళం ప్రదర్శించే అత్యున్నత విలువలకు నిదర్శనం. పైలట్ సమయస్ఫూర్తి, వృత్తి పట్ల నిబద్ధత వైమానిక స్థావరం చుట్టుపక్కల ఉన్న సాధారణ పౌరుల ప్రాణాలతో పాటు అత్యంత విలువైన యుద్ధ సామగ్రిని కాపాడింది" అని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన 48 సెకన్ల నిడివి గల వీడియోను సైతం పోస్ట్ చేశారు.

వీఆర్వో నుంచి కలెక్టర్ వరకూ అధికారాలు..



రాజధాని వార్తలు, ఏలూరు : గ్రామ వాలంటీర్ వ్యవస్థలో వీఆర్వో నుంచి కలెక్టర్ వరకూ అధికారాలు ఉంటాయని మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా అభివృద్ధి మండలి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జన్మభూమి కమిటీల్లో కలెక్టర్‌కు కూడా అధికారం ఇవ్వలేదని, అందుకే అవకతవకలు జరిగాయని అన్నారు. పార్టీ, కులం, మతం తేడా లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఇందులో ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవ్వరూ జోక్యం చేసుకునే అర్హత లేదని, ఎవరికైనా సమస్య వస్తే నేరుగా సీఎం పేషీలో కాల్ సెంటర్ ద్వారా 48 గంటల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నాళ్ల నాని మాట్లాడుతూ...'జిల్లా అభివృద్ధికి అత్యంత కీలకమైన సమావేశం జిల్లా అభివృద్ధి మండలి సమీక్షా సమావేశం. పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి మా వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులంతా కట్టుబడి ఉన్నాం. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు డీడీఆర్‌సీ సమావేశంలో లేవనెత్తిన సమస్యలు అన్నింటినీ పరిష్కరిస్తాం. భీమవరంలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. పోలవరం ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తాం. నిడదవోలు, దెందులూరు, చింతలపూడి, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు ప్రాంతాలలో ఆస్పత్రులపై మెరుగైన సౌకర్యాలపై దృష్టి పెడతాం. మన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధ్యతిక ప్రాధాన్యత ఉంటుంది. మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీపడం. బడ్జెట్‌లో అత్యధిక నిధులు, ప్రాధాన్యత పశ్చిమ గోదావరి జిల్లాకు దక్కేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించాలి.' అని అన్నారు.

పూర్తిస్థాయిలో పార్టీ కోసమే పనిచేయాలని : చంద్రబాబు



రాజధాని వార్తలు, గుంటూరు : టీడీపీ అధినేత చంద్రబాబు ఇకపై పూర్తి సమయం పార్టీ కోసమే కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. జులై 1 సోమవారం నుంచి గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. ఇందుకోసం గుంటూరు పార్టీ కార్యాలయం సిద్ధమైంది. గుంటూరు అరండల్‌పేటలోని పిచుకులగుంటలో సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన జిల్లా కార్యాలయాన్ని గతంలో తాత్కాలికంగా రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. అనేక అను బంధ సంస్థల రాష్ట్ర స్థాయి సమావేశాలు ఇక్కడి నుంచే కొనసాగాయి. ప్రధానంగా ఎమ్మెల్సీ చౌదరి, జనార్ధన్, మాల్యాద్రి, తదితర నేతలు గుంటూరు కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉన్నారు. వీరితోపాటు నాలెడ్జ్ సెంటర్ కూడా ఇక్కడే ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం తరువాత గుంటూరు రాష్ట్ర కార్యాలయాన్నే వేదికగా చేసుకొని పార్టీ వ్యవహారాలను కొనసాగించాలని అధినేత చంద్రబాబు ఆశించారు. అయితే విజయవాడ అనువైన ప్రదేశమని కొంతమంది సూచించారు. దీనిపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయినా.. గుంటూరులోని రాష్ట్ర కార్యాలయాన్ని చివరకు ఖరారు చేశారు.

గుంటూరులోని రాష్ట్ర కార్యాలయంలో వారానికి ఐదు రోజులు అధినేత చంద్రబాబు, జాతీయ కార్యదర్శి లోకేష్‌లు ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారలా పార్టీ నేతలు ధ్రువీకరించారు. జులై 1వ తేదీ సోమవారం నుంచి అధినేత చంద్రబాబు, లోకేష్‌లు గుంటూరు కార్యాలయానికి వస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. అరండల్‌పేటలోని పిచుకులగుంట, తదితర ప్రాంతాలు టీడీపీ కార్యకర్తలు, నాయకుల రాకపోకలు, పచ్చ జెండాలతో కళకళలాడబోతుంది.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఏఐసీసీ సెక్రెటరీ తరుణ్‌కుమార్

రాజధాని వార్తలు : ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి బాధ్యత వహిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడిగా తప్పుకుంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా పదవుల్లో ఉన్న పెద్దలంతా సమిష్టి బాధ్యత వహించాలంటూ పేర్కొనడంతో అన్ని రాష్ట్రాల నుంచి ముఖ్య నేతలు తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. నిన్న దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాజీనామాల పర్వం కొనసాగింది. నేడు కూడా మరో కీలక నేత, రాహుల్‌కు లేఖ రాయడంతో పాటు తన పదవికి రాజీనామా చేశారు. ఏఐసీసీ సెక్రెటరీ, రాజస్థాన్ కో–ఇన్‌చార్జీ తరుణ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. కో–ఇన్‌చార్జిగా ఉన్న తాను ఎన్నికల్లో ఘోర పరాభవానికి ఒక కారణమని, అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలంతా కృషి చేశారని, కానీ ఫలితం పొందలేకపోయామని, దీనికి అంతా నైతిక బాధ్యత వహించాల్సిందేనంటూ తరుణ్ లేఖలో స్పష్టం చేశారు.

సోషల్ మీడియా



ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ముస్లిమ్ దేశాల్లో మిలియన్ల సంఖ్యలో హిందూ సోదరులు ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నారు. ఏ ఒక్క దేశంలోనూ ఏ ఒక్క ముస్లిమూ "అల్లాహు అక్బర్" అనమని ఏ ఒక్క హిందూ సోదరుడి ప్రాణాలూ తోడేయలేదు.
- ముజాహిద్

జై శ్రీరామ్ నినాదం నా భర్త ప్రాణాలను తీసింది
నాకు న్యాయం కావాలి.
- తబ్రేజ్ భార్య

పర్యావరణ చట్టాలను గౌరవించండి

రాజధాని వార్తలు, అమరావతి : ప్రజావేదిక తొలిగింపుపై అనేకమంది రకరకాల పోస్టు పెడుతున్నారు. గతప్రభుత్వం అనేక చట్టాలను 1.రివర్ కన్సర్వేటివ్ యాక్ట్‌ను, ఎన్‌జిటి 2017నవంబర్ లో ఇచ్చిన తీర్పును, రాజధాని నిర్మాణం కొరకు తయారు చేసుకున్న పర్యావరణ అనుమతి రిపోర్టు, భారతదేశంలో గత 30సంత్సరాలలో నదులు 40 నుండి 60 వరకు ఎండిపోయినవి. రాబోయే రోజులలో తాగటానికి కూడ నీరు దొరకడం కష్టం. ఈ పరిస్థితికి ప్రధమ కారణం నదీ పరివాహక ప్రాంతాలను ధ్వంసం చేయటం. ఈమధ్యకాలంలో నదీ పరివాహక ప్రాంతాలను ను రక్షించుకొనుటకు కోర్టులు చాలా శ్రద్ధ తీసుకొంటున్నవి.రవి శంకర్ మూడు రోజులు యమునానదీ తీరం వద్ద కార్యక్రమం నిర్వహించినందుకు 13కోట్లు ఫైన్ వేసినారు. దీన్ని బట్టి నదీ పరివాహక ప్రాంతాం ప్రాధాన్యత అర్థం అవుతుంది. నది తీరంలో కన్స్ట్రక్షన్ చేస్తే నదుల ఉనికికే ప్రమాదం. ముఖ్యంగా ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి నివాసం నదికి, కరకట్టకు మధ్య ఉన్నది. 1998, 2009 సంవత్సరాలలో కృష్ణానదికి వరదలు వచ్చినవి. వరద సమయంలో ప్రకాశంబ్యారేజీ కి అప్ స్ట్రేమ్ లొ 20కి.మీలు, డౌన్ స్ట్రీమ్‌లొ 60కి.మీలు గల కరకట్టకు ప్రమాద స్థాయిలో నది ప్రవహించ్చింది. అప్పుడు కరకట్ట తెగి రేపల్లె నగరం ముంపుకు గురైనది. ఇట్టి పరిస్థితిలో కరకట్టకు లోపల నిర్మాణాలు ఎంత ప్రమాదకరమో ఆలోచన చెయ్యాలి. ఇన్ని చట్టాలను కాపాడవలసిన గత ప్రభుత్వమే వాటిని అతిక్రమించడం నేరం. కొంతమంది మంది వితండ వాదన నదిలో నిర్మాణాలు లేవా అని. ప్రవేట్ వ్యక్తులు చట్టాలను అతిక్రమిస్తే కంట్రోల్ చెయ్యవలసిన ప్రభుత్వం తానే అతిక్రమించి, సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి విరుద్ధమైన రాజధాని నిర్మాణం చేపట్టి వేల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని పర్యావరణ వేత్త అనుమోలు గాంధీ పేర్కొన్నారు.

'సోషల్‌మీడియాతో సమయం వృథా చేసుకోవద్దు'

యువతకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన

రాజధాని వార్తలు, హైదరాబాద్ : నిత్యం సామాజిక మాధ్యమాల్లోనే ఉంటూ సమయాన్ని వృథా చేసుకోకుండా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంపై దృష్టిసారించాలని యువతకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ, ఓయూ వీసీ రామచంద్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై ఉపరాష్ట్రపతి దిశానిర్దేశం చేశారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఎక్కడికి వెళ్లినా మాతృభాషను, మాతృభూమిని మరచిపోవద్దన్నారు. స్వచ్ఛభారత్ అందరి బాధ్యత అన్నారు. గొప్ప కలలు కనండి.. వాటిని కష్టపడి సాధించుకోండి అని విద్యార్థులకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

రాజ్యసభకు పాశ్వాన్ ఎన్నిక ఏకగ్రీవం

రాజధాని వార్తలు, పట్నా : కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ అధినేత రామ్‌విలాస్ పాశ్వాన్ బిహార్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికైనట్లు ధ్రువపత్రాన్ని శుక్రవారం పాసవాన్‌కు ఆ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి బతేశ్వర్ నాథ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే సీనియర్ నేతలు, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోదీ పాల్గొన్నారు. గతంలో ఈ స్థానం నుంచి రాజ్యసభ సభ్యుడిగా ప్రస్తుత కేంద్ర సమాచార, న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఉండేవారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పట్నాసాహిబ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఆయన విజయం సాధించారు. దాంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. ఇపుడు జరిగిన రాజ్యసభ ఎన్నికలో పాశ్వాన్ ఎన్నిక లాంఛనమే అయ్యింది. 2014 ఎన్నికలలో హాజీపూర్ లోక్‌సభ స్థానం నుంచి పాశ్వాన్ పోటీచేసి గెలుపొందగా, ఇపుడు ఆ స్థానాన్ని తన తమ్ముడు పశుపతి కుమార్ పరాశ్‌కు అప్పగించాడు. పరాశ్ ఇక్కడినుంచి ఘనవిజయం సాధించారు. దీంతో పాసవాన్ రాజ్యసభకు వెళ్లేందుకు మొగ్గు చూపించారు.

22వ తానా సభల ఏర్పాట్లను పర్యవేక్షించిన వేమన సతీష్

రాజధాని వార్తలు : జులై 4,5,6 తేదీల్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 22వ మహాసభలకు అమెరికాలోని వాషింగ్టన్ డీసిలోని వాల్టార్ ఈ వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటరులో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం నాడు కన్వెన్షన్ సెంటర్ ప్రతినిధులతో తానా అధ్యక్షుడు సతీష్ వేమన ఆధ్వర్యంలో తానా బృందం కమిటీల సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మహాసభల చైర్మన్ డాక్టర్ నరేన్ కొడాలి, తానా కోశాధికారి రవి పొట్లూరి, కమిటీ చైర్మన్ ఉప్పుటూరి రామ్ చౌదరి, సభలకు సహాయ ఆతిథ్యం అందిస్తున్న GWTCS అధ్యక్షుడు మన్నే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 20వేల మంది అతిథులకు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పరిసర ప్రాంతాల్లోని హోటల్స్ నిండిన కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు సతీష్ పేర్కొన్నారు. ఈ మహాసభలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు, సినిమా కళాకారులు, రంగస్థల నటులు

ఈఏటి మేటి ప్రసంగం

ఆమె

భారత దేశంలో ఫాసిజం తొలి సంకేతాలు కనిపిస్తున్నాయని పశ్చిమ బెంగాల్ మమతాబెనర్జీ ఆధ్వర్యంలోని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మోయిత్ర హెచ్చరించారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన ఆమె భారతదేశ ప్రస్తుత పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. మహువా మోయిత్ర ప్రసంగం 'స్పీచ్ ఆఫ్ ద ఇయర్' అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బెంగాల్లోని కృష్ణానగర్ స్థానం నుంచి ఎన్నికైన మహువా మొదటిసారిగా లోక్‌సభలో మాట్లాడుతూ– ఫాసిజం ఏడు సంకేతాల గురించి చెప్పారు. ఫాసిజం తొలి సంకేతాలకు సంబంధించి 2017లో అమెరికా హొలోకాస్ట్ మెమోరియల్ మ్యూజియం లాబీలో ఉంచిన ఒక పోస్టర్‌ను ఆమె ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు, యుద్ధ సమయంలో లక్షల మంది యూదులను, ఇతరులను నాజీలు చంపేసిన ఉదంతాన్ని 'ద హొలోకాస్ట్' అంటారు. ఈ మ్యూజియంలో ప్రదర్శించిన ఈ పోస్టర్‌లో ఫాసిజం తొలి సంకేతాల జాబితా ఉంది.

"ఫాసిజం అధిక సంఖ్యాకులవాదం (మెజారిటేరియనిజం) తో ముడిపడి ఉంది. అధిక సంఖ్యాకులవాదం ప్రకారం 'మేం అనుకొనేదే సరైనది, మిగతాదంతా తప్పు' అనుకొంటారు. ఈ భావజాలానికి విస్తృతమైన మద్దతు లభిస్తుంది. ఇప్పుడు దేశంలో జరిగింది ఇదే" అని మహువా తెలిపారు.

పెద్దసంఖ్యలో ప్రజలను బలిగొనే నరమేధం జరిగే ఆస్కారముందని తాను భావించడం లేదని, కానీ ఫాసిజం గురించి ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నానని ఆమె చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని సంఖ్యాబలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ విషయం ప్రస్తావిస్తున్నానని "ఒకప్పుడు జర్మనీలో ఉన్నది మాత్రమే ఫాసిజం కాదు. ఫాసిజం ఇప్పుడు కూడా చాలా చోట్ల ఉంది. దేశంలో ఫాసిజంతో లక్షల మందిని చంపేస్తారని నేను అనుకోవడం లేదు. కానీ ఫాసిజం తొలి సంకేతాలయితే స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని మహువా చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఆమె విమర్శలు గుప్పించారు. వ్యక్తిగత సమాచార (డేటా ప్రైవసీ) భద్రతను డిమాండ్ చేస్తూ మహువా పిటిషన్లు కూడా దాఖలు చేశారు.

ప్రజల వ్యక్తిగత సమాచారానికి భద్రత కల్పించేలా చట్టం తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మహువా తెలిపారు. ప్రభుత్వం దీనిని విస్మరించి, కార్పొరేట్ ప్రయోజనాలు, రాజకీయ ప్రయోజనాల గురించి మాత్రమే ఆలోచిస్తోందని విమర్శించారు.

మహువా లండన్‌లో బహుళజాతి సంస్థ 'జేపీ మోర్గాన్'లో బ్యాంకింగ్ ఉద్యోగాన్ని వదులుకొని భారత్‌కు వచ్చి 2009లో రాజకీయాల్లో చేరారు. ఆమె 2016 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంపూర్ స్థానం నుంచి తృణమూల్ కాంగ్రెస్ తరపున ఎన్నికయ్యారు. అక్కడ 1972 నుంచి అప్పటివరకు వామపక్ష అభ్యర్థులు తప్ప ఎవరూ గెలవలేదు. శాసనసభకు ఎన్నికైనప్పటి నుంచి మహువా తృణమూల్ కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. మొదటిసారిగా 2019లో లోక్‌సభ ఎన్నికల్లో మహువా పోటీచేశారు.

కృష్ణానగర్ స్థానం నుంచి ఆమె గెలుపొందారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మహువా పాల్గొన్నారు. లోక్‌సభలో ఆమె తొలి ప్రసంగం ఇదే.

ఫాసిజం తొలి సంకేతాలు

- మూఢ జాతీయవాదంతో దేశ ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల దేశ ప్రజలను కలిపి ఉంచే జాతీయ స్ఫూర్తి దెబ్బతింటోంది. దేశంలో దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలను పౌరసత్వానికి రుజువులు చూపించండని అడుగుతున్నారు.
- మానవ హక్కులపై ప్రభుత్వంలో ప్రతీ స్థాయిలో తీవ్రమైన చులకనభావం ఏర్పడింది. పట్టపగలు నడిబజారులో మూకహత్యలు జరిగినా ఎవరూ నోరుమెదపడం లేదు.
- ముందెన్నడూ లేనంత తీవ్రంగా మీడియాను అణగదొక్కుతున్నారు. నియంత్రిస్తున్నారు. ఐదు అతిపెద్ద మీడియా సంస్థలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒకే వ్యక్తి నియంత్రిస్తున్నారు. ఫేక్ న్యూస్‌తో ప్రజలను దుష్ప్రభావానికి గురిచేస్తున్నారు.
- జాతీయ భద్రతపై అతి ఆందోళనను కలిగిస్తున్నారు, నిరంతరం శత్రువుల కోసం అన్వేషిస్తున్నారు. ఈ సందర్భంలో, విచారకరమైనదేమిటంటే– కశ్మీర్‌లో గత ఐదేళ్లలో చనిపోయిన జవాన్ల సంఖ్య అంతకుముందు గణాంకాలతో పోలిస్తే 106 శాతం ఎక్కువగా ఉంది.
- ప్రభుత్వం, మతం కలగలసిపోయాయి. దేశంలో ఒక్క సమూహానికి మాత్రమే నివసించే హక్కు ఉండేలా జాతీయ పౌరుల రిజిస్టర్ను, పౌరసత్వ సవరణ బిల్లును దుర్వినియోగం చేస్తున్నారు.
- అసమ్మతిని, నిరసన గళాలను అణచివేస్తున్నారు. కళాకారులపై, మేధావులపై ఆంక్షలు పెడుతున్నారు.
- ఎన్నికల ప్రక్రియ స్వతంత్రత దెబ్బతింటోంది. అని మహువా మొయిత్ర మండిపడ్డారు.

పార్లమెంటులో ఆత్మస్తుతి.. పరనిందతో పొద్దుపుచ్చిన ప్రధాని మోడీకి తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలు మహువా మోయిత్ర తొలిప్రసంగంలోనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆమె దెబ్బకు 352 సీట్లు గల ఎన్‌డీఏ ప్రభుత్వం బిక్కచచ్చిపోయింది. మోడీ ప్రభుత్వంలో ఫాసిజం పడగవిప్పుతోందని ఇక్కడ మంత్రులు ఏకాలేజీలో డిగ్రీలు చదివారో చూపలేరు..కాని భారతీయుల అవునాకాదా అని మతప్రాతిపదికన గుర్తింపు లడుగుతున్నారని మండిపడ్డారు. సూడో జాతీయతతో విభజన తెస్తున్నారని,భారతీయులను వేరు పరచడం ద్వారా దేశాన్ని ఏలుతున్నారని తీవ్ర ఆగ్రహాన్ని వెలిబుచ్చుతూ..సివంగిలా రెచ్చిపోయిన ఆమె పార్లమెంటు ప్రసంగ వీడియో 'స్పీచ్ ఆఫ్ ద ఇయర్' (ఈ ఏడాది మేటి ప్రసంగం)గా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలి

- శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- నూతన విద్యార్థుల ఆహ్వాన వేదికలో ఎస్ఆర్ఎం వీసీ

రాజధాని వార్తలు, అమరావతి : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించేందుకు కృషి, పట్టుదల ఎంతో అవసరమని అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూచా పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులుగా ఎదిగేందుకు ఇవి రెండూ ఎంతో దోహదపడతాయన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 2019-20 విద్యా సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన నూతన విద్యార్థుల ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమం జరిగింది. వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూచా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఆత్యాధునిక టెక్నాలజీతో కూడిన విద్యను అందించడం ఎస్ఆర్ఎం ప్రత్యేకత అన్నారు. యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. పరిశోధనలకు పెద్దపీట వేస్తున్న యూనివర్సిటీ అన్ని విధాలా విద్యార్థుల ఉజ్వల భవితకు బాసట వేస్తుందన్నారు. కొత్త ఆవిష్కరణలను ఎస్ఆర్ఎం యాజమాన్యం స్వాగతిస్తుందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ సుమ, డీన్స్ డాక్టర్ విజయశేఖర్, శైలేంద్రకుమార్‌లు నూతన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మినర్వా ఫౌండర్, సీఈవో బెన్ నెల్సన్, అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడా కోచ్ డాక్టర్ గ్రీన్‌బెకర్‌లను వీసీ డాక్టర్ శివకుమార్, డైరెక్టర్లు రూపేష్ బిష్, ఫ్రాంక్లిన్, ప్రభాకర్ చౌదరి, వేంకటాచలం, సీఎల్‌వో పూళ్ల రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌కు ఫిట్స్ అదుపుతప్పిన బస్సు

రాజధాని వార్తలు, విజయవాడ : విజయవాడ, ఏలూరు రోడ్డు మధ్యలో స్కూల్ బస్సు బీభత్సం జరిగింది. అదుపుతప్పిన స్కూల్ బస్సు కారును ఢీ కొట్టి, ఫుట్ పాత్ మీదకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. ప్రమాదం జరిగిన సమయంలో స్కూల్ బస్సులో 20 మంది స్కూల్ పిల్లలు ఉన్నారు. పలువురు విద్యార్థులకు స్వల్పగాయాలైనట్లు తెలుస్తోంది. ప్రమాదానికి ముందు బస్ డ్రైవర్‌కు ఫిట్స్ వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. బస్సు పక్కకు తీస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదంలో బస్ డ్రైవర్ కు గాయాలయ్యాయి. దీంతో అతడ్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఇకనైనా మేల్కొనండి ! అసదుద్దీన్ ఒవైసీ పిలుపు

- 2017 మూకహత్యలో ప్రాణాలు కోల్పోయిన పెహ్లూఖాన్
- తాజాగా ఆయన కుటుంబంపైనే కేసు నమోదు
- తీవ్రంగా స్పందించిన మజ్లిస్ పార్టీ అధినేత

రాజధాని వార్తలు,హైదరాబాద్ : రాజస్థాన్ లోని ఆల్వార్ లో 2017, ఏప్రిల్ లో ఆవులను సంత నుంచి కొనుక్కుని వస్తున్న పెహ్లూ ఖాన్ పై హిందుత్వ మూకలు దాడిచేశాయి. దీంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఈ వ్యవహారంలో పెహ్లూ ఖాన్ కు న్యాయం చేయాల్సిన పోలీసులు ఇంకా మౌనంగానే ఉండిపోయారు. ఈ విషయమై ఖాన్ భార్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు వస్తే తనకు న్యాయం జరుగుతుందని భావించాననీ, అశోక్ గెహ్లోట్ సీఎం అయినా తనకు ఇంకా న్యాయం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా పెహ్లూఖాన్ కుటుంబంపైనే పోలీసులు కేసు కూడా నమోదుచేశారు.

ఈ విషయమై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం రాజస్థాన్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీజేపీకి ప్రతిబింబం మాత్రమేనని ఒవైసీ స్పష్టం చేశారు. రాజస్థాన్ లో ఉన్న ముస్లింలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీని సమర్థించే వ్యక్తులు సంస్థలను గుర్తించి బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ముస్లింలు సొంతంగా తమ రాజకీయ వేదికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. 70 ఏళ్లుగా ముస్లింలు మౌనంగా ఉండిపోయారనీ, ఇది చాలా ఎక్కువ సమయమని అన్నారు.

దయచేసి ఇప్పటికయినా ముస్లింలు మేల్కోవాలనీ, మారాలని కోరారు. ఈ మేరకు ఒవైసీ ట్వీట్ చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ నుంచి అనుమతులు తీసుకోకుండా ఆవులను తరలించినందుకు పెహ్లూ ఖాన్ కుమారులపై రాజస్థాన్ పోలీసులు తాజాగా కేసు నమోదుచేశారు. దీంతో బాధితులైన తమనే వేధిస్తున్నారని ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా

హైదరాబాద్ : తెలంగాణలో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీచేసిన రేవంత్ రెడ్డి ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఫైర్‌బ్రాండ్‌గా పేరుగాంచిన రేవంత్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన హైదరాబాద్‌లోని 'మల్కాజ్‌గిరి' నుంచి కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దింపింది. అయితే ఎవరూ ఊహించని రీతిలో.. టీఆర్ఎస్ హవాలోనూ రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి నిలిచారు. అంతేకాదు.. కొద్దిరోజుల క్రితం పార్లమెంట్‌లో వెరైటీగా రేవంత్ ప్రమాణ స్వీకారం సైతం చేశారు.

రాజీనామా.. రాహుల్ స్ఫూర్తితో పనిచేస్తా!

రేవంత్ రెడ్డి ఎంపీగా గెలవడంతో.. అంతకుమునుపు తనకున్న తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేశారు. శనివారం మధ్యాహ్నం తన రాజీనామా లేఖను అధిష్టానానికి పంపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ భవిష్యత్ ప్రయోజనాల కోసమే రాజీనామా చేశానన్నారు. పార్టీలో పదవి లేకపోయినా కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని రేవంత్ స్పష్టం చేశారు. యువరాజు రాహుల్ స్ఫూర్తితో రాజీనామా చేస్తున్నట్టు రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

రేవంత్ స్థానంలో ఎవరు!?

తెలంగాణ కాంగ్రెస్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఎవరికిస్తారు..? ఈ కీలక బాధ్యతలు అందుకునే నేత ఎవరు..? అనే విషయాలపై కాంగ్రెస్ పార్టీలో పెద్ద చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం సమావేశమై ఆ నేత ఎవరన్న విషయం నిశితంగా చర్చించి అధిష్టానానికి లేఖ పంపనుందని.. ఆ తర్వాతే వర్కింగ్ ప్రెసిడెంట్ ఎవరనేది కాంగ్రెస్ నియమిస్తుందని తెలుస్తోంది.

రాజధాని క్లాసిఫైడ్స్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699

షాప్స్

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

అరుణోదయ
హెచ్.పి.గ్యాస్ ఏజన్సీ
హుస్సేన్ కట్ట వద్ద,
పాత మంగళగిరి,
9848111905

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

ఇల్లు అమ్మకం
గుంటూరు నగరంలోని బొంగరాల బీడు ఏరియా లోని స్వాతి పేట, హౌస్ నెంబర్ : 7-6-132, గుంటూరులో.....140 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు రేకుల ఇల్లు అమ్మ కానికి కలవు. సంప్రదించండి ...99856 58208

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘంలిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీచ్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

హోటల్స్

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హోమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్
రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

హస్పటల్స్

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లినిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

రాజధాని వార్తలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల పుస్తకం రానుంది.
-9440662699

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

విజయవాడ
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

యూనివర్సిటీ

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

'కియా'ను పరిశీలించిన మంత్రి.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన యాజమాన్యం!

రాజధాని వార్తలు, అనంతపురం : జిల్లాలోని పెనుకొండ 'కియా' పరిశ్రమను బీసీ సంక్షేమశాఖ మంత్రి శంకరనారాయణ సందర్శించారు. ఏపీ ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కియాను పరిశీలించారు. మంత్రి వెంట పాటు కలెక్టర్ సత్యనారాయణ, జేసీ దిల్లీరావు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రికి.. కియా పరిశ్రమ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా.. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ థామస్ కిమ్ వివరించారు. సీఎం ఆదేశాల మేరకు స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కియా యాజమాన్యాన్ని కోరినట్లు మంత్రి మీడియాకు తెలిపారు. తమ ప్రతిపాదనకు కియా యాజమాన్యం కూడా సానుకూలంగా స్పందిం చిందని మంత్రి మీడియాకు వివరించారు. అంతేకాదు.. కియాకు భూములు ఇచ్చిన 375 కుటుంబాలకు ఉద్యోగాలు కచ్చితంగా ఇవ్వాలని యాజమా న్యాన్ని కోరినట్లు మంత్రి శంకరనారాయణ తెలిపారు. అంటే స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు, భూములిచ్చిన 375 కుటుంబాలకు ఉద్యోగాల వ్యవహారంలో కియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న మాట. కియా యాజమాన్యం ప్రకటనతో భూములిచ్చిన రైతులు ఆనందంలో మునిగితేలుతున్నారు.

ఇది పీఎన్‌బీ కంటే పెద్ద కుంభకోణం..!

దిల్లీ : బ్యాంకింగ్ రంగంలో సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) కుంభకోణం గుర్తుంది కదా.. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన బంధువు మెహుల్ ఛోక్సీ తదితరులు కలిసి పీఎన్‌బీ బ్యాంకును దాదాపు రూ. 12వేల కోట్లకు మోసగించారు. అయితే ఇప్పుడు అంతకంటే పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌కు చెందిన స్టెర్లింగ్ బయోటెక్ లిమిటెడ్ ప్రమోటర్లయిన సందేసరా సోదరులు పలు బ్యాంకులకు రూ. 14వేల కోట్లకు పైగా కుచ్చుటోపీ పెట్టినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా వెల్లడించింది.

స్టెర్లింగ్ కంపెనీ, దాని ప్రమోటర్లు నితిన్ సందేసరా, చేతన్ సందేసరా, దీప్తి సందేసరా రూ. 5,393కోట్ల బ్యాంకు రుణాల మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో 2017లో వీరిపై ఈడీ, సీబీఐ కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగుచూసినట్లు ఈడీ వర్గాల సమాచారం. భారత్‌లోని బ్యాంకుల నుంచే కాకుండా.. విదేశాల్లోని భారతీయ బ్యాంకుల బ్రాంచీల నుంచి కూడా సందేసరా గ్రూప్ దాదాపు రూ. 9000 కోట్ల రుణాలు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలిందట. భారతీయ బ్యాంకుల నుంచి దేశీయ, విదేశీ కరెన్సీల్లో స్టెర్లింగ్ రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రాబ్యాంక్, యూకో బ్యాంక్, ఎస్‌బీఐ, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆంఫ్ ఇండియా తదితర బ్యాంకుల కన్సోర్షియం నుంచి ఈ రుణాలు పొందినట్లు ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. తప్పుడు పత్రాలతో ఈ రుణాలు పొంది వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని దర్యాప్తులో తేలినట్లు సమాచారం.

స్టెర్లింగ్ బయోటెక్ కేసులో ఇటీవల ఈడీ రూ. 9,778 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసిన విషయం తెలిసిందే. ఇందులో నైజీరియాలోని నాలుగు చమురు రిగ్గులు, ఓఎంఎల్ 143 అనే చమురుక్షేత్రం, తుల్జాభవాని, వరింద, భవ్య, బ్రహ్మణిఈటీసీ అనే పేర్లతో పనామాలో రిజిస్టరైన నాలుగు నౌకలు, సైబ్ఎల్ఎల్‌సీ పేరుతో అమెరికాలో రిజిస్టరైన ఓ విమానం, లండన్‌లోని విలాసవంతమైన ఫ్లాట్ ఉన్నాయి. ఈడీ జారీ చేసిన అతిపెద్ద ఆస్తుల జప్తు ఆదేశాల్లో ఇదొకటని అధికారులు తెలిపారు. ఇందులో ఎక్కువ భాగం విదేశాల్లోని ఆస్తులే ఉన్నాయి.

అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం ?

ఏపీ ప్రభుత్వం గతంలో టీడీపీ హయాంలో నిర్మించిన ప్రజావేదికను కృష్ణానది కరకట్టపై అక్రమ నిర్మాణంగా గుర్తిస్తూ కూల్చివేయడంతో ఇప్పుడు ఇదే కరకట్టపై మిగతా నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకోనున్నారనే చర్చ మొదలైంది. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, లైలా క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 8.47 ఎకరాల స్థలంలో ఆర్ సీసీ అతిథి గృహానికి చుట్టూ ప్రహరీ గోడతో నిర్మించేశారు. రాజధాని అమరావతి పరిధిలో కృష్ణా తీరప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా ప్రైవేటు భవనాలు నిర్మాణం అవుతున్నాయి. ప్రత్యేకించి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని కరకట్టకు అనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రకాశం బ్యారేజికి ఎగువన రాజధాని పరిధిలోకి వచ్చే ప్రాంతాలతో పాటు బ్యారేజీకి దిగువన తాడేపల్లి మండలంలోనూ కృష్ణా తీరంలో అనధికారిక నిర్మాణాలు వెలిశాయి. పదేళ్లుగా ఈ పర్వం కొనసాగుతోంది.. బ్యారేజికి ఎగువన అయితే నదిలోకి చొచ్చుకు వెళ్లి అతిథి గృహాలు పెద్ద ఎత్తున నిర్మించేశారు. గుట్టుచప్పుడు కాకుండా అతిథి గృహాలు, అక్వా పరిశ్రమలు, ఆలయాలు, ఆశ్రమాలు నిర్మితమైపోయాయి. రాజకీయ, వాణిజ్య, ఆధ్యాత్మిక ప్రముఖులు తమ పలుకుబడి ఉపయోగించి ఈ భవనాలు నిర్మించారు. రాజధాని ప్రాంతంలో కృష్ణా నది ఒడ్డున నిర్మించిన ఇలాంటి భవనాలు సుమారు 25 వరకూ ఉన్నాయి.

మిగతా అక్రమ నిర్మాణాల జోలికి పోకుండా ప్రజావేదికకు మాత్రమే దీన్ని పరిమితం చేస్తే జగన్ సర్కారు ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబుపై కక్ష సాధిస్తుందనే వాదన మొదలవుతుంది. అలాగని మిగతా నిర్మాణాలపై దృష్టి సారించాలంటే సవాలక్ష సమస్యలున్నాయి. వీటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకుపోతే తమ పరిస్థితి ఏంటని కరకట్ట అక్రమ నిర్మాణాల యజమానుల్లో ఆందోళన మొదలైంది.

కృష్ణానది ప్రవాహానికి వందమీటర్లలోపు ఎలాంటి నివాస,వాణిజ్య భవనాలు నిర్మించరాదని ఇటీవలే జాతీయ హరిత ట్రైబ్యునల్ కూడా స్పష్టం చేసింది. **1885 నాటి నదీ పరిరక్షణ చట్ట ప్రకారం నదీ ప్రవాహ మార్గంలో గరిష్ట వరద మట్టంలోపు ఎలాంటి కాంక్రీటు నిర్మాణమూ చేపట్టకూడదు. ప్రైవేటు స్థలాలు ఉన్నప్పటికీ అక్కడి వరద ప్రవాహానికి ఆటంకం కలిగించేలా శాశ్వత నిర్మాణాలేవీ నిర్మించేందుకు నిబంధనలు అనుమతించవు.** మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, లైలా క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 8.47 ఎకరాల స్థలంలో ఆర్ సీసీ అతిథి గృహాన్ని చుట్టూ ప్రహరీ గోడతో నిర్మించేశారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించినట్టు రెవెన్యూ అధికారులు గుర్తించి నోటీసులు ఇచ్చారు. **జలవనరుల శాఖ నుంచి వుదా నుంచి అనుమతులు తీసుకున్నట్టు ఆయన పేర్కొంటున్నా.. సదరు అనుమతులకు నిర్మాణాలకు తేడా ఉందని జలవనరుల శాఖ గుర్తించింది.**

మంతెన సత్యనారాయణ రాజు ప్రకృతి ఆశ్రమాన్ని 4.75 ఎకరాల్లో ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. గుంటూరు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం భార్య సుధారాణి పేరుతో 1.87 ఎకరాల్లో అతిథి గృహాన్ని నిర్మించారు. గణపతి సచ్చిదానంద ఆశ్రమం 5.04 ఎకరాల్లో, ఇస్కాన్ ఆలయం 0.60 ఎకరాల్లో, ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ పేరిట నీటి ప్లాంటు, ఆర్ సీసీ భవనాన్ని 2.97 ఎకరాల్లో నిర్మించేశారు. స్వామీ సత్యానంద యోగాశ్రామం, గుళ్లపల్లి అరుణా సురేంద్ర, రామకృష్ణారావుల వాటర్ ప్లాంటు, చందన కేదారీష్ 1.22 ఎకరాల్లో అతిథి గృహం, లింగమనేని రమేష్ 1.25 ఎకరాల్లో అతిథి గృహం, 1.14 ఎకరాల్లో పరుచూరి సుమన అతిథి గృహం, 0.69 ఎకరాల్లో మాగంటి భువన సురేంద్ర ఆర్ సీసీ అతిథి గృహాలను నిర్మించేశారు. ప్రకాశం బ్యారేజికి దిగువన కుడివైపున విజయవాడ క్లబ్, గుడ్ న్యూస్ స్కూల్, పనోరమా రిసార్టు క్లబ్, రిక్రియేషన్ క్లబ్, లోటస్ హోటల్ తదితర భవనాలు నదీ పరిరక్షణా చట్టానికి వ్యతిరేకంగా చేపట్టినవే.

చివరికి పర్యాటకశాఖ కూడా కొన్ని భవనాలను వరద ప్రవాహ ప్రాంతంలోనే నిర్మించేసింది. వీటన్నిటికీ అనుమతులు ఎక్కడి నుంచి వచ్చాయన్నది ఇప్పటికీ తేలలేదు. అయితే తాజాగా అధికారం టీడీపీ నుంచి వైసీపీకి చేతులు మారటంతో కరకట్టపై చివరి అక్రమ కట్టడంగా భావిస్తున్న ప్రజావేదికను కూల్చివేశారు. దీంతో రాబోయే రోజుల్లో తమ భవనాలకూ అదే గతి పడుతుందని ఆయా నిర్మాణాల యజమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇందులో బీజేపీకి చెందిన మాజీ ఎంపీ గోకరాజు గంగరాజుకు చెందిన నిర్మాణాలే అధికంగా ఉండటంతో వీటిపై జగన్ సర్కారు ఏం చేయబోతోందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

విశాఖపై విజయవాడ ఎఫెక్ట్

విశాఖలో టీడీపీ ప్రముఖ నేతల ఆక్రమణలు వెలుగులోకి వస్తున్నాయి. ఆ వెంటనే అధికారుల ఆదేశాల మేరకు వారి అక్రమ నిర్మాణాలు కూల్చేసారు. ఇందులో టీడీపీ ప్రముఖులు మాజీ ఎంపీ మురళీ మోహన్‌తో పాటుగా సిట్టింగ్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,టీడీపీకే చెందిన మరి కొందరు నేతల బిల్డింగ్‌లు ఉన్నాయి. దీని పైన టీడీపీ నేతలు ఆరా తీస్తున్నారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ ఉన్నా..ఎవరివైనా కూల్చేయాలంటూ ముఖ్యమంత్రి జగన్ ఆదేశించటంతో..గ్రేటర్ విశాఖ అధికారులు అప్పుడే ఆచరణలో పెట్టేసారు. టీడీపీ ముఖ్య నేత మాజీ ఎంపీ మురళీ మోహన్ ప్లాన్ లేకుండా నిర్మించిన జయభేరి ట్రూ వ్యాల్యూ కార్ షోరూమ్‌ను టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చేశారు.

ఎంవీపీ సెక్టార్-11లో గల వెయ్యి గజాల స్థలంలో ప్లాన్ లేకుండా కొంతకాలం కిందట షెడ్ ఏర్పాటుచేసి అందులో షోరూమ్ నడుపుతున్నారు. ప్రస్తుతం అక్కడ పాత కార్ల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. దీనికి ప్లాన్ లేదని గుర్తించిన జోన్-2 టౌన్‌ప్లానింగ్ అధికారులు సీసీపీ విద్యుల్లత దృష్టికి తీసుకువెళ్ల గా ఆమె కమిషనర్ జి.సృజనకు తెలియజేశారు. తక్షణం దానిని కూల్చేయాలని కమిషనర్ ఆదేశించడంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది యంత్రాలతో వచ్చి వాటిని తొలగించారు. మాజీ మంత్రి..సిట్టింగ్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు చెందిన క్యాంపు కార్యాలయం పైన గ్రేటర్ విశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించారు. గంటా శ్రీనివాస రావు మంత్రిగా ఉన్న సమయం నుంచి క్యాంపు కార్యా లయం వినియోగిస్తున్నారు. జోన్-1 పరిధిలోని భీమిలో ఉన్న గంటా క్యాంపు కార్యాలయానికి ఎలాంటి ప్లాన్‌లతో పాటు గా అనుమతులు లేనట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో పాటుగా జోన్-2 పరిధి ద్వారకానగర్‌లో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్‌కు చెందిన భవనం ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించినట్టు గుర్తించారు. వీటిని అధికారులు కూల్చి వేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఈ నేతలకు సమాచారం ఇచ్చారు. తమకు సమయం కావాలని గంటా కోరినట్లుగా తెలుస్తోంది. ఇదే రకంగా విశాఖ నగరంలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడైతే అక్రమ నిర్మాణాలు ఉన్నాయో వాటిని తొలిగించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఇప్పుడు విశాఖతో ప్రారంభమైన కూల్చివేత వ్యవహారం ఇంకా ఎక్కడి వరకు కొనసాగుతుందో వేచి చూడాల్సిందే.. **– ఖాన్**

నిస్సిగ్గుగా బీజేపీ అసత్యాలు

మోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన విదేశాంగ పర్యటనలతో భారత దేశానికి ప్రతిష్ట పెరిగిందని బోరవిరుచుకునే బీజేపీ నాయకులు, భారత్‌లో మతస్వేచ్ఛకు భంగం వాటిల్లుతోందని అమెరికా అధికారికంగా విడుదల చేసిన నివేదిక విడుదల చేయడాన్ని ఏవిధంగా గుర్తిస్తారు ?ఉత్తుత్తి ప్రకటనలతో దేశ ప్రజలను, ప్రపంచ దేశాలను ఎంతకాలం మభ్యపెడతారు..? మోడీ హయాంలో ఇప్పటివరకు 120కి పైగా మూక హత్యలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.

భారత దేశం మత స్వేచ్ఛను కాలరాస్తున్నదంటూ అమెరికన్ ప్రభుత్వం అధికారికంగా ఒక నివేదికను విడుదల చేయడంపై బీజేపీ మండిపడింది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంఇఏ) అమెరికా అంతర్జాతీయ నివేదికను తిరస్కరిస్తూ, లౌకిక విశ్వాసాలపట్ల భారత్ గర్వపడుతున్నదని, సహనం, సహిష్ణుకతలకు దేశం నిబద్ధతతో వున్నదని ఎంఈఏ పేర్కొన్నది. అమెరికా అంతర్జాతీయ నివేదికపై ప్రశ్నలకు ఎంఈఏ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ స్పందిస్తూ పై విధంగా పేర్కొన్నారు. ఇదంతా 'పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగుతూ తనను ఎవరూ చూడంలేదు' అనుకొన్నట్లుగా వుంది. విదేశీ సంస్థ జోక్యం చేసుకొనే హక్కును, భారత పౌరుల హక్కులపై వ్యాఖ్యానించడాన్ని రవీష్ కుమార్ ప్రశ్నిస్తూ, మైనారిటీ వర్గాలతో సహా పౌరులందరి ప్రాథమిక హక్కులకు భారత రాజ్యాంగం హామీ కల్పించిదని అన్నారు. రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించబడిన మన పౌరుల స్థితిపై విదేశీ సంస్థకు వ్యాఖ్యానించే హక్కులేదనడం కొసమెరుపు. వాస్తవానికి మోడీ ప్రభుత్వం 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలోని పలు రాష్ట్రాల్లో ముస్లిం, క్రిష్టియన్ మైనారిటీలు, దళితులపైన సంఘ్ పరివార్ శక్తుల దాడులు పెచ్చుమీరాయి.గడచిన రెండు సంవత్సరాల్లో మత పరమైన హింసాకాండ పెరిగినట్లు భారత ప్రభుత్వ గణాంకాలు సూచించినప్పటికీ, సమస్యను మోడీ ప్రభుత్వ పరిష్కరించలేదు..ఇది జగమెరిగిన సత్యం.

అమెరికా నివేదికను తప్పు అంటున్న బీజేపీ, ఈ దేశంలోని మేధావులు ప్రశ్నించినా వారిని దేశ ద్రోహులనో, అర్బన్ నక్సల్స్ అనో ముద్ర వేసి నోళ్లు మూసెయ్యాలని ప్రయత్నిస్తోంది. ఇదీ మోడీ మార్కు ప్రజాస్వామ్యం. అమెరికా నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించిన సమయంలోనే జార్ఖండ్‌లో 24 ఏళ్ల తబ్రెజ్ అన్సారీని హిందూత్వ మూకలు కొట్టి చంపేశాయి. గో మాంసం తింటున్నారని, పిల్లలను ఎత్తుకుపోతున్నారని,లవ్ జిహాద్ అని ఏదో ఒక మిషతో ముస్లింలపైన, దళితులపైనా దాడులకు తెగబడడం సంఘ్‌పరివార్ మూకలకు రివాజుగా మారింది. పైగా దాడులకు పాల్పడినవారిని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ జైలుకెళ్లి అభినందిచడం మత స్వేచ్ఛా ? బెయిలుపై బయటకు వచ్చిన గో గూండాలకు ఇద్దరు మంత్రులు పూల దండలు వేసి స్వాగతం పలకడం, అలహాబాద్‌ను ప్రయాగరాజ్‌గా, ఫైజాబాద్ జిల్లాను అయోధ్యజిల్లాగా మార్చడం, బహిరంగ ప్రదేశాల్లో ముస్లింలు నమాజ్ చేయరాదని ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఏ తరహా మత సామరస్యమో బీజేపీ నేతలు చెప్పాలి. మోడీ ప్రభుత్వ మొదటి అయిదేళ్ల పాలనలో మైనార్టీలపై మూక దాడులు యథేచ్ఛగా సాగిపోయాయి. రెండో పర్యాయంలో ఇవి మరింత ఉధృతమయ్యే ప్రమాదం ఉందనడానికి తాజాగా జార్ఖండ్‌లో జరిగిన ముస్లిం యువకుని హత్య ఒక సంకేతం. త్రిపురలో మురడా, ఓరంగ్ తెగలకు చెందిన 23 కుటుంబాలను బలవంతంగా హిందూ మతంలోకి మార్పించాయి. రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకోవడం, మత ఘర్షణలను రెచ్చగొట్టడంలో ఆరెస్సెస్ పేరుమోసింది. 1969లో అహ్మదాబాద్ ఘర్షణలతో మొదలుకొని 1970లోని భివాండి, జలగావ్, మహద్, 1979లో జంషెడ్‌పూర్, 1982లో కన్యాకుమారి ఘర్షణలు, 1992-93 నాటి ముంబయి మత ఘర్షణలపై విచారణ జరిపిన కమిటీలు ఇచ్చిన నివేదికలన్నీ ఆరెస్సెస్ విచ్ఛిన్నకర పాత్ర గురించి ప్రస్తావించాయి. ఈ కమిటీలకు నాయకత్వం వహించినవారంతా అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న గౌరవ న్యాయమూర్తులు, హిందువులే. గత దశాబ్దన్నర కాలంలో చోటుచేసుకున్న మక్కా మసీదు పేలుళ్లు, సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసులో సంఘ్‌పరివార్ పాత్ర స్పష్టంగా అగుపిస్తున్నా మోడీ ప్రభుత్వం వాటిని మసి పూసి మారేడుకాయ చేసి, ఆ కేసులో ఉన్న నిందితులందరినీ విడుదలజేసింది. విద్వేషం, హింస, భయం, అరాచకత్వం సృష్టించడం, దాని నుంచి రాజకీయంగా లబ్ధి పొందడం సంఘ్‌పరివార్ దుష్ట పన్నాగంలో భాగం. అది ప్రకటించిన జాతీయవాదం దేశ సమైక్యతకు హానికరం. విభిన్న జాతులు, మతాలు, సంస్కృతులతో కూడిన భారత్‌లో ఇటువంటి విద్వేషపూరిత రాజకీయాలను సమూలంగా నిరోధించాలి. ఇతర దేశాల్లో భారత్ చులకనవడంపై ప్రతి పౌరుడు స్పందించి, రాజ్యాంగాన్ని సగర్వంగా అమలు చేసేందుకు బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయాలి.

– బోస్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com